రామగుండం అభివృద్ధి పథం

- పారిశ్రామిక నగరిలో విప్లవాత్మక మార్పులు
- స్వరాష్ట్రంలో వైద్య కళాశాల ఏర్పాటు
- నగరాభివృద్ధికి నిధులు వెల్లువ
- సింగరేణి కార్మికులకు అనేక వరాలు
- స్పష్టంగా కనిపిస్తున్న బీఆర్ఎస్ సర్కారు కృషి

ఒక వైపు అభివృద్ధి.. మరోవైపు సింగరేణి కార్మికుల సంక్షేమం.. ఈ రెండింటినీ తెలంగాణ ప్రభుత్వం సమాన దృష్టితో చూస్తూ పారిశ్రామిక నగరమైన రామగుండంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. రూ.వందల కోట్ల నిధులతో ప్రగతిని పరుగులు పెట్టించింది. కార్మికుల కోసం అనేక వరాలు ప్రకటించి, అమలు చేసింది. రూ.500 కోట్లతో వైద్య కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటు చేసిన క్రమంలో రామగుండం ప్రాంతానికి ఉన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేసి, అధునాతన వసతులతో భవనాన్ని నిర్మించింది. నగరంలోని ప్రధాన రహదారులు, ఇతర రోడ్లను అభివృద్ధి చేసి, కూడళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది.

- పెద్దపల్లి, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ)

పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం స్వరాష్ట్రంలో అభివృద్ధిదిగా దూసుకుపోతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రత్యేక దృష్టితో రూ.వందల కోట్ల నిధులు వెల్లువలా మంజూరవుతుండటంతో అనేక రంగాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తున్నది. సింగరేణి బొగ్గు పరిశ్రమతో పాటు దక్షిణ భారతదేశానికి వెలుగులు అందించే రామగుండం ఎన్టీపీసీ, రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) సంస్థలు ఒకవైపు.. సింగరేణి మెడికల్ కళాశాలతో వైద్య రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఈ ప్రాంతానికి అనేక విధాలుగా తోడ్పాటునందిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటు చేసిన క్రమంలో రామగుండంను జిల్లా చేయకున్నా ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు. ఇంకా అనేక అభివృద్ధి పనులను చేపట్టారు.

- 'సింగరేణి' సంస్థ సహకారంతో గోదావరిఖనిలో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజీ ఏర్పాటైంది.
- అంతర్గాం వద్ద గోదావరినదిపై రూ.125 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమైంది.
- అంతర్గాం వద్ద ఇండస్ట్రియల్ పార్కు, రామగుండం కార్పొరేషన్ వద్ద ఐటీ టవర్ నిర్మించనున్నారు.
- అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రాజీవ్ రహదారి కుందనపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేయగా పనులు సాగుతున్నాయి.
- రూ.350 కోట్ల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టారు.
- రామగుండం నియోజకవర్గంలో రూరల్ ప్రాంతానికి రూ.28 కోట్ల 50 లక్షలతో 570 డబుల్ బెడ్రూం ఇండ్లు, అర్బన్ ప్రాంతానికి రూ.41 కోట్ల 50 లక్షలతో మల్కాపూర్‌లో 670 డబుల్ బెడ్ రూం ఇండ్లు, 5ఇంక్లయిన్ వద్ద 160 డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి.
- రూ.10 కోట్ల సింగరేణి నిధుల ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం టీ జంక్షన్ నుంచి ఫైవింక్లయిన్

పోలీస్ కమిషనరేట్ కార్యాలయం

చౌరస్తా వరకు ప్రధాన రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయి.

- రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణ కోసం డీఎంఎఫ్‌టీ నిధులతో ఇరువైపులా రూ.3.5 కోట్లతో సర్వీస్ రోడ్ల నిర్మాణం, రూ.2.9 4కోట్లతో డివైజన్‌లోసీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం.
- దశాబ్దాలు సమస్య పరిష్కారం కోసం సింగరేణి స్థలాల క్రమబద్ధీకరణ జీవో 76 అమలు
- విద్య, ఆరోగ్యం, శానిటేషన్, రోడ్డు నిర్మాణం కోసం ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధుల నుంచి 2021-22లో రూ.4 కోట్లు, 2022-23లో రూ.5.5 కోట్ల వ్యయం.
- సింగరేణి సీఎస్ఆర్ నిధుల ద్వారా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.3 కోట్లతో పనులు.
- మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి పీ హబ్ ద్వారా 64 మందికి బ్యాంకుల ద్వారా రూ.4 కోట్ల రుణాలు మంజూరు చేయగా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మొట్టమొదటగా రామగుండంలోనే ఇమలైంది.
- రూ.3.5 కోట్ల పట్టణ ప్రగతి నిధులతో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులు పూర్తి
- రూ.40 లక్షల కార్పొరేషన్ నిధులతో ఎల్‌బీనగర్ నుంచి రమేశ్‌నగర్ వరకు ప్రధాన రోడ్డు పనులు పూర్తి.
  - యైటింక్లయిన్‌కాలనీ ప్రజల ఇబ్బందులు తీర్చడానికి పాతనకాలనీ వద్ద బ్రిడ్జి నిర్మాణం.

సింగరేణి కార్మికులకు అనేక వరాలు

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు అనేక వరాలనిచ్చి ఆదుకున్నది. నేతల్లో ఒకరిలో ప్రాణాలను పణంగా పెట్టి కష్టపడే కార్మికున్ను కడుపులో పెట్టుకుంటున్నది. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెద్దన్నపాత్రను పోషించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు.

- దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను ఒకే ఒక్క సంతకంతో సింగరేణి చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో 3200ల మందికి ఒకేసారి ఉద్యోగాలు ఇచ్చారు.
- ఇప్పటి వరకు సింగరేణిలో 13 వేల కారుణ్య నియామకాలు చేపట్టారు.
- ఉద్యోగం వద్దనుకుంటే రూ.25 లక్షల బెనిఫిట్ స్కీంను అమలు చేస్తున్నారు.
- తల్లిదండ్రులకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని ైసైతం అందిస్తున్నారు.
- మహిళా కార్మికులకు మెటర్నిటీ లీవ్‌ను 3 నెలల నుంచి 6 నెలలకు పెంచారు. 2 సంవత్సరాల పాటు చైల్డ్ కేర్ లీవ్‌ను అమలు చేస్తున్నారు.
- కార్మికుల పిల్లలు ఐఐటీ, ఐఐఎం చదివితే పిల్లల ట్యూషన్ ఫీజును ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా తిరిగి చెల్లిస్తున్నారు.
- సింగరేణి కార్మికులు తమ క్వార్టర్లలో ఏసీని వినియోగిస్తే కరెంటు చార్జీలను పూర్తిగా లేకుండా చేశారు.
- వేతనంతో కూడిన రెండు హాలీడేలను అమలు చేస్తున్నారు.
- కార్మికుడు రూ.10 లక్షల వరకు ఇంటి రుణం తీసుకుంటే దానికి కార్మికుడు కట్టే వడ్డీని సింగరేణి సంస్థ తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టారు.
- 2014 వరకు ఉన్న లాభాల వాటా 18 శాతాన్ని 2023 వరకు 32 శాతానికి పెంచారు.
- సకల జనుల సమ్మె కాలానికి తెలంగాణ ఇంక్రిమెంట్‌గా వేతనాలను చెల్లించారు.
- వృత్తి పన్నును శాశ్వతంగా రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారు.
- జాతీయ సంఘాల ఒప్పందం ప్రకారం బేసిక్ పేపై 1 శాతం రికవరీ ఉండేదాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులకు రద్దు చేశారు. దీంతో సగటున కార్మికుడికి రూ.1000 వరకు ఆదా అవుతున్నాయి.
- మైన్ యాక్సిడెంట్ ప్రమాద మృతులకు రూ 20 లక్షల బీమా, డ్యూటీలో కార్మికుడు ఏ కారణం చేతైనా మరణిస్తే రూ.15 లక్షల మ్యూనింగ్ గ్రాంట్‌ను తీసుకువచ్చారు.
- మహిళా కార్మికులకు, కార్మికుల కూతుళ్లకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు.
- పెళ్లి కాని వారికి, పెళ్లి అయి భర్తతో ఉన్నవారికి, భర్త చనిపోయినా, విడాకులు తీసుకున్న వారికి, విడాకులు పొందకుండా ఒంటరిగా ఉన్న వారికి, అంగవైకల్యం ఉన్న వారికి కూడా ఉద్యోగాలను ఇస్తున్నారు.
- డిస్మిస్ట్ కార్మికులకు మూడు సార్లు అవకాశం ఇస్తున్నారు.
- రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 61 ఏళ్లకు పెంచారు.



పెద్దపల్లి ప్రగతిబాట

- నాడు పట్టించుకోని పాలకులు.. ● స్వరాష్ట్రంలో జిల్లాగా ఏర్పాటు ● సంక్షేమాభివృద్ధికి కేరాఫ్‌గా పెద్దపల్లి
- జాతీయ స్థాయిలో గుర్తింపు

ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల పూర్తి వివక్ష కారణంగా వెనుకబడిన పెద్దపల్లి నియోజకవర్గం ఉద్యమ నేత సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో జిల్లా కేంద్రంగా మారి స్వపరిపాలనలో అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టి, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషి ఫలితంగా నియోకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయల నిధులతో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు ఎంతగానో మెరుగుపడ్డాయి. గతంలో తాగేందుకే గుక్కెడు సీళ్ల చొరకు పెద్దపల్లి నేడు జిల్లా కేంద్రం కావడంతో చారిత్రాత్మక అభివృద్ధికి వేదికైంది. ముఖ్యమంత్రి చొరవతో అభివృద్ధి, సకల సౌకర్యాలతో అగ్రభాగాన నిలుస్తున్నది.

- పెద్దపల్లి, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ)



నిర్మాణంలో పెద్దపల్లి-కూనారం ఆర్వోబీ

సమైక్య పాలనలో గోసపడ్డ పెద్దపల్లి నియోకవర్గంలో ఈ తొమ్మిదిన్న రేండ్లలో చారిత్రాత్మక అభివృద్ధి జరిగింది. ఊరూరా బీటీ, సీసీ రోడ్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, మన ఊరు-మన బడి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఆదర్శంగా నిలుస్తున్నది. తెలంగాణ ఏర్పడక ముందు నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గం, స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధితో తన ముఖచిత్రాన్నే మార్చుకున్నది. ముఖ్యంగా సాగు, తాగు నీరు, విద్య, వైద్య, రోడ్డు భవనాల నిర్మాణాలలో విప్లవాత్మక మార్పులు సాధించింది. సీఎం కేసీఆర్ దూరదృష్టితో ఆలోచన చేసి పెద్దపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించగా, సరికొత్త హంగులతో, సమగ్రాభివృద్ధి దిశగా పురుగులు పెడుతున్నది.

- ❒ ఎల్లంపల్లి నుంచి పెద్దపల్లి మీదుగా హైదరాబాద్‌కు వెళ్లున్న జేబీసీఎంసీ పైప్‌లైన్ ద్వారా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి తాగునీటి సరఫరాను ప్రారంభించడంతో ఇక్కడి ప్రజల గోస తీరింది. దీనికి తోడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మిషన్ భగీరథతో గోదావరి నీళ్లను సర్కారు ఇంటింటికీ అందిస్తున్నది.
- ❒ డీ-83, డీ-86 ప్రధాన ఎస్సారెస్పీ కాలువలతోపాటు ఉపకాలువల ద్వారా సాగు నీరు పుష్కలంగా అందుతుండటంతో రైతులకు తిప్పలు తప్పాయి.
  - ❒ మిషన్ కాకతీయతో 355 చెరువులకు గానూ రూ.11. 83 కోట్లు వెచ్చించి 351 చెరువులను పునరుద్ధరించారు. చెరువుల్లో పూడిక తీసి, తూములు, కట్టలు మరమ్మతు చేయడంతో ఎండకాలంలోనూ చెరువుల్లో నిండుగా నీళ్లుంటున్నాయి.
  - ❒ పెద్దపల్లి నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చింది. బీసీ, ఎస్సీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు ఏర్పాటయ్యాయి.
  - ❒ పెద్దపల్లిలోని సీసీఆర్ఎసీ జిల్లా దవాఖానగా 150 పడకలతో రూపుదిద్దుకున్నది. ఎంసీహెచ్ ఏర్పాటుతో పాటు టీహబ్‌తో ఉనితంగా 164 పరీక్షలు అందుతున్నాయి.
  - ❒ ఓదెల మండలంలో రూ.6 కోట్లతో మడక-గుంపుల డబుల్ రోడ్డు నిర్మాణ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పెద్దరాతిపెల్లి ఎదులాపూర్ మీదుగా మండల కేంద్రం వరకు 10 కిలోమీటర్ల మేర బీటీ నిర్మాణం, కాల్వ శ్రీరాంపూర్ మెన్సపల్లి మీదుగా పెద్దపల్లి దాకా డబుల్ రోడ్డ పనులు పూర్తయ్యాయి.
  - ❒ పెద్దపల్లి - కరీంనగర్ జిల్లాల వారధిగా సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల-వే గురుపల్లి మధ్య రూ.47 కోట్లుతో బ్రిడ్జి నిర్మించారు.
  - ❒ జూలపల్లి మండలంలో వడ్కాపూర్-కాచాపూర్ మధ్య, జూలపల్లి-కుమ్మరి కుంట మధ్య రూ.కోటి వ్యయంతో వంతెనలు పూర్తయ్యాయి.
  - ❒ భూపాలపట్నం-జూలపల్లి వరకు డబుల్ రోడ్డు, తేలుకుంట-పెద్దాపూర్ వరకు తారు రోడ్డు, ఎలిగేడు నుంచి చీమలపేట, నాగులపల్లి మీదుగా భూపాలపట్నం దాకా బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి.
  - ❒ జూలపల్లిలో రూ.50 లక్షలతో కొత్తగా తహసీల్దార్ భవనం పూర్తి చేశారు.
  - ❒ పెద్దపల్లిలో రూ.119 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కూనారం ఆర్వోబీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
  - ❒ పెద్దపల్లి, సుల్తానాబాద్ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారాయి.
  - ❒ రూ.47 కోట్ల వ్యయంతో సమీకృత కలెక్టరేట్ పూర్తయింది.
  - ❒ రూ.17 కోట్లతో పెద్దపల్లిలో మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని పూర్తి చేశారు.
  - ❒ రూ.5 కోట్లతో ఎల్లమ్మ గుండం చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దారు.
  - ❒ ఓదెల మల్లన్న ఆలయాన్ని దేవాదాయశాఖ రూ.50 లక్షల నిధులతో అభివృద్ధి చేసింది.
  - ❒ తొమ్మిదేండ్ల కాలంలో దాదాపు రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి.
  - ❒ పెద్దపల్లి మున్సిపల్‌లో గల్లీ గల్లికి సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటయ్యాయి.



ఓదెల: పెగడపల్లి-ఓదెల మధ్య జీటీ రోడ్డు

అభివృద్ధి ప్రధాతకు అడుగడునా స్వాగతం పలుకుదాం

పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్‌కు అడుగడుగునా స్వాగతం పలుకుదామని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నా. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పెద్దపల్లిని సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రంగా చేసి అగ్రగామిగా నిలిపారు. నియోజకవర్గ దశ, దిశను మార్చిన మంత్రి కేటీఆర్‌కు ఘనస్వాగతం పలుకుదాం. రూ.150 కోట్ల నిధులతో అభివృద్ధికి అంకురార్పణ చేస్తున్న కేటీఆర్ రుణం తీర్చుకుందాం. ప్రగతి నివేదన సభ ద్వారా కృతజ్ఞతలు తెలుపుదాం.

- దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్యే, పెద్దపల్లి

పారిశ్రామిక నగరిలో ఐటీ టవర్, ఇండస్ట్రియల్ పార్క్

- నేడు రామగుండంలో మంత్రి కేటీఆర్ భూమిపూజ
- ఫలించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చొరవ
- నెరవేరుతున్న నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల

గోదావరిఖనిలోని రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వెనుక నిర్మించనున్న ఐటీ టవర్ స్థలం ఇదే

₹30కోట్ల వ్యయంతో ఐటీ టవర్

పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం జిల్లా కేంద్రాలకు ఏమాత్రం తీసిపోదు. ఈ పట్టణం ఐటీకి ఎంతో అనుకూలంగా ఉంటుంది. అన్ని రకాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉంటుంది. జిల్లా కేంద్రమైన పద్దపల్లికి కేవలం 25 కిలోమీటర్ల దూరంలోనే ఉండడం, అలాగే రామగుండంలో రైల్వే సేవన్ ఉండడంతో ఈజీగా రాకపోకలు సాగించే అవకాశమున్నది. హైదరాబాద్, కరీంనగర్, మంచిర్యాల, వరంగల్ ప్రాంతాల నుంచి మెరుగైన రోడ్డు రవాణాతోపాటు రైల్వే సౌకర్యం ఉన్నది. దీనికి తోడుగా సింగరేణి సంస్థకు చెందిన పెద్ద డివిజన్‌గా ఉన్న శ్రీరాంపూర్ డివిజన్ కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే ఉండడంతో అక్కడి సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉండే అవకాశమున్నది. ఇలా అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉన్న రామగుండంలో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తే ప్రముఖ కంపెనీలు కూడా వచ్చే వీలున్నది. ఐటీ రంగంలో ఉన్న ఈ ప్రాంత పిల్లలు కూడా ఇక్కడ పనిచేయడానికి ఉత్సాహం చూపే అస్కారముంటుంది. దీంతో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ చూపారు. ఇప్పటికే ఐటీ రంగాన్ని హైదరాబాద్ లాంటి నగరాలకే పరిమితం చేయకుండా ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరిస్తుండగా, అన్ని అవకాశాలున్న రామగుండంలో ఐటీ టవర్ ఏర్పాటుకు మంత్రి కేటీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వెనుక 1.26 ఎకరాల స్థలంలో ₹30 కోట్ల వ్యయంతో మూడు అంతస్తుల్లో ఈ టవర్‌ను నిర్మించనున్నారు. ఆదివారం మంత్రి కేటీఆర్ భూమిపూజ చేయనున్నారు. ఇది పూర్తయి అందుబాటులోకి వస్తే దాదాపుగా 450మంది యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ప్రధాన నగరాలతో సమానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ప్రధాన నగరాలతో సమానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో ఐటీ టవర్, ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఆదివారం మంత్రి కేటీఆర్ ఈ రెండింటికి వేసే పునాది రాయి నియోజకవర్గ యువతీ యువకులు, విద్యార్థుల భవిష్యత్తుకు పూనాదిగా మారుతుంది. తెలంగాణ సర్కారు చేపడుతున్న అభివృద్ధి చిరకాలం నిలిచి ఉండేలా భవిష్యత్తుకు బంగారు బాటలు పరిచేలా ఉండనున్నది. చారిత్రాత్మక అభివృద్ధికి రామగుండం నియోజకవర్గం కేంద్ర బిందువైంది. ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ మార్క్ పాలనకు నిలువుటద్దంగా నిలుస్తున్నది.

-కోరుకంటి చందర్, రామగుండం ఎమ్మెల్యే

102 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

అంతర్గాంలో నిర్మించనున్న ఇండస్ట్రియల్ పార్క్ స్థలం

పారిశ్రామిక ప్రాంతంగా వెలుగొందుతున్న రామగుండంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. నట్‌బోల్ట్, టైర్, ఇంజిన్ ప్యాకేజీ కయారీ కంపెనీలు, గ్రీస్, బ్రిక్స్, రెడిమిక్స్, రైస్‌మిల్లులు, మోటర్ మెకానిక్, ట్రాక్టర్, లారీ, ట్రాలీ, ఆటో వర్క్‌షాప్‌లు ఇలా 3005పైగా ఇండస్ట్రీలు ఉంటాయి. అవన్నీ గౌతమీనగర్, ఆటోనగర్ కుందనపల్లిలోపాటు ఇతర ప్రాంతాల్లో విస్తరించాయి. అయితే ఆయా ప్రాంతాల్లో సరైన వసతులు కల్పించకపోవడంతో ఆయా పరిశ్రమల నిర్వాహకులు, అందులో పనిచేసే కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. వాయు, శబ్ద కాలుష్యంతో అవస్థలకు గురయ్యారు. పట్టణంలోనే పరిశ్రమలు ఉండడంతో కొన్నిసార్లు గత్యంతరంలేని పరిస్థితుల్లో రోడ్డున్నైనే పనులు చేపాల్సిన పరిస్థితి ఉండేది. ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేయాలని దశాబ్దకాలంగా డిమాండ్ చేస్తున్నా నాటి ప్రభుత్వాలు గానీ, పాలకులు గానీ పట్టించుకోలేదు. కానీ, స్వరాష్ట్రంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషితో ఏర్పాటుకు అడుగులు పడ్డాయి. రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాంలో ₹60కోట్లతో 102 ఎకరాల విశాలమైన స్థలంలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఆదివారం మంత్రి కేటీఆర్ భూమిపూజ చేయనున్నారు. ఈ పార్క్‌లో దాదాపుగా 300 నుంచి 350 వరకు పరిశ్రమలను ఏర్పాటు చేసే విధంగా ప్లాటింగ్ చేయనున్నారు. రోడ్లు, విద్యుత్, డ్రైనేజీలు, అధునాతనమైన టాయ్‌లెట్లు, మంచినీటి వసతి కల్పించనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే పరిశ్రమలన్నీ ఒక్క చోటకే చేరి ఈ ప్రాంతం ఇండస్ట్రీయల్ హబ్‌గా మారనున్నది. వేలాది మంది ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి.